
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల జిల్లా వార్తలు


5★★

గురువారం 22 ఆగస్టు 2024

ప్యాక్స్ గోదాం, రేషన్‌షాప్‌ల పరిశీలన

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బీట్ బజార్ జగిత్యాల కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి గోదాం, రేషన్‌షాప్‌లో వరదనీరు చేరింది. దీంతో 1.80వేల నష్టం వాటిల్లిందని సంఘ చైర్మెన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న జిల్లా కోఆపరేటివ్ అధికారి మనోజ్‌కుమార్ ప్యాక్స్ గోదాంను, రేషన్‌షాప్‌ను సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఆయన వెంట అసిస్టెంట్ రిజిస్ట్రార్ లచ్చయ్య, శివనాగేందర్, సీఈవో వేణు తదితరులు ఉన్నారు.

విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు



వైరల్ ఫీవర్, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్ గున్యాలతో సతమతం

ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న ప్రజలు

చికిత్స, మందుల కోసం రూ. వేలల్లో ఖర్చు

జగిత్యాల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలాయి. ఇటీవలే వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, చికున్ గున్యా, డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రతీఇంట్లో ఇబ్బంది పడ్డారు. అయితే వైరల్ ఫీవర్లే ఎక్కువ జిల్లాలో వ్యాప్తి చెందా యి. జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెంగ్యూ బూచి చూపుతూ అడ్డగోలుగా రోగుల నుంచి దోచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

● పెరుగుతున్న కేసులు

జిల్లాలో వైరల్ ఫీవర్, చికున్ గున్యా, టైఫాయిడ్, డెంగ్యూ కేసులు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. రెండు నెలల్లో పలు మండలాలు, గ్రామాల్లో పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఆగస్టు నెలలో కేసులు నమోదు సంఖ్య మరింత పెరిగింది. ఇటీవలి కాలంలో అధికంగా వివిధ జ్వరాల కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల వివరాలు నమోదు అవుతున్నప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల వివరాలు ప్రభుత్వ లెక్కలకు అందడం లేదు. ఎప్పటికప్పుడు వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అందజేయాల్సిన ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా జ్వరపీడితుల సంఖ్య స్పష్టంగా తెలియడం లేదు.

● అడ్మిట్ అయ్యాకే..

ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలతో థైరాయిడ్, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర టెస్టులు చేసి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. డెంగ్యూ కోసం ప్రత్యేకంగా ఎన్ఎస్-1, ఎలీసా టెస్ట్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రం కేవలం ఎన్ఎస్-1 టెస్ట్ చేసి డెంగ్యూ అని చెప్పి రోగులను అడ్మిట్ చేసుకుంటున్నారు. అలాగే కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనుమతి లేకున్నా ఎలీసా టెస్ట్‌లు చేసి రిపోర్ట్‌లు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్ర భుత్వ ఆసుపత్రిల్లోనే ఎలీసా టెస్ట్ చేయా లి. డెంగ్యూ రాకున్నా వచ్చినట్లు చూపిం చేసి ప్లేట్‌లెట్స్ (రక్త కణాలు) తగ్గిపోయాయని రోగులను భయభ్రాంతులకు గురిచేసి ఆసుపత్రిలో చేర్చుకుంటున్నారు. ఇలా ఒక్కో పేషంట్‌ను నాలుగు రోజుల నుంచి ఆరు రోజుల వరకు అడ్మిట్ చేసుకుని ఒక్కొక్కరి వద్ద రూ. 60 వేల నుంచి రూ. 80 వేలకు పై వసూలు చేస్తున్నారు.

పర్యవేక్షణాలోపం..

జ్వరం వస్తే చాలు ఆసుపత్రుల్లో అడ్మిట్ చేసుకుని అనంతరం డెంగీ టెస్ట్‌ల పేరుతో ఒక్కో రోగి వద్ద నుంచి రూ. 60 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రతిరోజు ఒక్కో ఆసుపత్రిలో 40 నుంచి 80 మందికి పైగా రోగులు జ్వరంతో చూపించుకోవడానికి వస్తున్నారు. ఇందులో రోజుకు ఆరు నుంచి 10 మందికి అడ్మిట్ చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ల్యాబ్‌లలో నిబంధనలకు విరుద్ధంగా ఎన్ఎస్-1 టెస్ట్‌లు చేసి డెంగ్యూ అని చెప్పి అడ్మిట్ చేసుకుంటున్నారు. అయినా సంబంధిత వైద్య రోగ్య శాఖ అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదని రోగుల బంధువులు ఆవేదన చెందుతున్నారు.

మా దృష్టికి వస్తే చర్యలు

డాక్టర్ సమియొద్దీన్, డీఎంహెచ్‌వో



ప్రైవేట్ ఆసుపత్రుల్లో, ల్యాబ్‌లలో డెంగ్యూకు సంబంధించి ఎన్ఎస్-1 టెస్ట్‌లు చేసి డెంగ్యూ అని నిర్ధారించ రాదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎలీసా టెస్ట్‌లో డెంగ్యూ అని వస్తేనే డెంగ్యూ ఉన్నట్లు. అంతేకాని ఇష్టారాజ్యంగా టెస్ట్‌లు చేసి అడ్మిట్ చేసుకోవద్దు. మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.

అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ఆగస్టు 21: అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నా రు. పెగడపల్లి మండల కేంద్రంలో మండలంలోని 20 మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రుణమాఫీ పథకం, మండల అభివృద్ధి సంక్షేమ పథకాల తీరుపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ రుణమాఫీ పథకంపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఏఒక్క మాట నిలబెట్టుకుందో తెలపాలని, రైతులకు ఒక్క మంచి పని చేయలేదన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాలు, తప్ప పేరుతో క్వింటాలుకు ఐదు కిలోలు కటింగ్ చేస్తున్నారని స్వయంగా రైతులు మొరపెట్టుకున్నా అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పట్టించుకోలేదన్నారు. అలాంటి నాయకులు ఇప్పుడు రుణమాఫీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సాంకేతిక లోపాలతో కొందరికి రుణమాఫీ కాలేదని, రుణమాఫీ కాని వారందరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతీఒక్కరికి రుణమాఫీ చేసి తీరుతామని లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయాధికారి వినీల, ఏఈవోలు నవీద్, మల్లేశం, పార్టీ మండల నాయకలు రాములుగౌడ్, విజయభాస్కర్, మల్లారెడ్డి, మహేందర్, కిషన్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ డిమాండ్



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెబాట తప్పదని ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారి హన్మంతరావుకు సమ్మె నోటీసును అందించారు. వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం అనేక వినతులు సమర్పించినా పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబరు 9,10 తేదీల్లో టోకెన్ సమ్మె చేస్తామన్నారు. దసరా లోపు సమస్యలు పరిష్కరించాలని, అలా పరిష్కరించని పక్షంలో దసరా సెలవుల మరుసటి రోజైన అక్టోబరు 14 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలుపుతూ సమ్మె నోటీసు అందించారు. సమ్మెకు ముందే సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు సుతారి రాములు, హన్మంతు, వెన్న మహేష్, దేవదాస్, భూమేష్, షంషీర్, శారద, గౌతమి, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయికల్, ఆగస్టు 21: మండలంలోని అల్లీపూర్‌లో శేఖర్ సతీమణి గాయత్రి అనారోగ్యంతో మరణించగా కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that my clients 1) Mohammed Abdul Malik Mukarram S/o late Mohammed Abdul Mateen, Age 29 years 2) Mohammed Abdul Malik Mufakham S/o late Mohammed Abdul Mateen Age 27 years, 3) Mohammed Abdul Malik Moazzam S/o Late Mohammed Abdul Mateen Age 25 years All are R/o Jagtial proper & Mandal of Jagtial Dist. Telangana state, are entered into an Agreement of Sale on 14-08-2024 with 1) Ailneni Varun Rao S/o Raghupathi Rao, Age 52 years, R/o Potharam village of Mallial Mandal 2) Musku Ravinder Rao S/o Ramaiah, Age 60 years, R/o Karimnagar 3) Naini Thirmal Rao S/o Sathyanarayana Rao, Age 46 years, R/o Jagtial proper & Dist. are the absolute owners of land bearing Sy.No.1596/ఈ/2/2, area 0.05 gts. Sy.No. 1596/ఈ/2/1/2, area 0.05 gts. Sy.No.1596/1, area 0.05 gts. total 0.15 gts. situated at Jagtial shivar, vide Patteder Pass book No.T18060021769 Khata No. 60490, PB.No. T18060022508, Khata No. 61136 and PB.No. T18060022509 Khata No. 61137 which are under the limitation of Tahasildar, Jagtial bounded by East: 12 Feet. Road, West: Open land of Sade Sarojana, North: Agriculture land of Karunakar, and South: High Way, and vendors agreed and offered to sell the above said property to my clients for agreed consideration for which my clients paid earnest amount to them and agreed to pay the balance sale consideration at the time of registration within one month (30 days), for which they agreed the same.

That any person having any right, title or claim over the above said lands approach my office with relevant documents within a week, after publication of this notice, after that my clients are having right to registered the above said land in their favour, after that no claim are entertained in any manner in this regard.

Date: 20-08-2024.

Sd/- MOHAMMED ABDUL ALEEM, B.A. LLB
ADVOCATE & NOTARY
Islampura street, Jagtial Cell: 98481 22641

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

● ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఆగస్టు 21: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్లకు ఇరువైపుల పూల మొక్కలు నాటి అందంగా కనిపించేలా చూడాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని సూచించారు. రేషన్ దుకాణాలు లేని రాజారాం తండా, తుర్తి, అంబారిపేట తండాల్లో సరుకులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. గిరిజనులు పడుతున్న అవస్థలను తీర్చాలని అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం ఎంత మేర పూర్తి చేశారని, గ్రామీణ మహిళలను ఉపాధిని పెంచే యూనిట్ల స్థాపనపై చైతన్యం తేవాలని ఏపీఎం నరహరికి సూచించారు. సోమవారం లోపు తనకు పూర్తి స్థాయి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ మధ్యకాలంలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో శానిటేషన్‌పై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించి ముందు జాగ్రత్తలు చేపట్టాలని వైద్యాధికారి సింధూజకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో పల్లెల్లో చైతన్యం తెచ్చి జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చెత్తాచెదారం లేకుండా చూసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు. విద్యా, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ ముంతాజీబోద్దీన్, ఏపీఎం నరహరి, ఏపీవో రాజేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి' సవరణకు అవకాశం

మల్యాల, ఆగస్టు 21: గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లు కోసం సవరణలకు అవకాశం ఉన్నట్లు మండల అధికారులు తెలిపారు. గతంలో ప్రజాపాలన సందర్భంగా నాట్ అప్లైడ్ అని, తప్పులు నమోదు అయితే మండల పరిషత్ కార్యాలయంలో వివరాలు అందించి జీరో బిల్లు అవకాశం పొందవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాలలపై ప్రభుత్వాలు కుట్రలు మానుకోవాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జేఏసీ డిమాండ్

- భారత్ బంద్‌కు మద్దతుగా ర్యాలీ

8



బంద్‌లో భాగంగా తహసీల్ చౌరస్తావద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

మిషన్ భగీరథ పంపులు నిలిపివేసిన ఆపరేటర్లు

- జీతాలు ఇవ్వడం లేదంటూ నిరసన

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21: తమకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్లు పంప్‌లను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు, 13 మండలాలలకు, 343 గ్రామాలకు తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. మండలంలోని డబ్బ గ్రామ శివారులోని మిషన్ భగీరథలో మొత్తం తొమ్మిది మంది ఆపరేటర్లుగా పని చేసేవారు. కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కొన్ని రోజుల క్రితమే ముగ్గురు ఆపరేటర్లు విధులకు రావడం లేదు. ఇందులో పని చేసున్న మిగతా ఆరుగురు పంప్ ఆపరేటర్లు, ఒక స్వీపర్ తమకు ఆరు నెలలుగా రావాల్సిన జీతాలు ఇవ్వకుండ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తు బుధవారం గ్రిడ్‌లో ఉన్న మొత్తం ఆరు మోటర్ పంప్‌లను బంద్ చేసి పంప్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.

మిషన్ భగీరథలో పనిచేస్తున్న బాలరాజు, నరేందర్, మహేష్, అనిల్, శేఖర్, స్వామి పంప్ ఆపరేటర్లుగా, గౌరి స్వీప ర్లుగా కొన్ని సంవత్సరాలుగా ఎవరెస్ట్ ఇన్ ఫ్రా కంపెనీ ఆధ్వర్యంలో పని చేస్తున్నారు. తమకు జీతాలు రావాడం లేదంటు గత నెల 31న కలెక్టర్ సత్యప్రసాద్‌కు విన్నవించారు. అదే విధంగా మిషన్ భగీరథ ఈఈతో పాటు ఉన్నతాధికారులకు విన్నవించినా సమస్య పరిష్కరించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా జలల్‌పూర్‌లో కూడా పంప్ ఆపరేటర్లు నిరసన చేపట్టి మోటార్లు బంద్ చేయడంతో డబ్బ వాటర్ గ్రిడ్‌కు నీటి సరఫరా నిలిచిపోయింది. ఒక్కో ఆపరేటర్‌కు 10,120 రూపాయలు జీతం ఉండగా మొత్తం తమకు రావాల్సిన ఆరునెలల జీతాలు చెల్లించే వరకు పంప్ మోటార్లు ఆన్ చేసేది లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా అధికారులు అక్కడకు చేరుకోని బుజ్జగించే ప్రయత్నం చేసినా ఆపరేటర్లు ఒప్పుకోలేదు. నీటి సమస్య ఏర్పడకముందే జిల్లా యంత్రాంగం స్పందించి ఆపరేటర్లకు జీతాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



వాటర్ గ్రిడ్ పంపుల ఎదుట నిరసన తెలుపుతున్న పంప్ ఆపరేటర్లు



ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, UPPULA SWATHI R/O. B-502 CHALMEDA ANAND RAO INST OF MEDICAL SCIENCES BOMMAKAL KARIMNAGAR HAVE CHANGED MY NAME AS RAYAPALLI SWATHI W/O. UPPULA SAGAR BABU

AJK-15824

CHANGE OF NAME

★ I, NOMULA RAJALINGAIAH S/O. HANMANTHU, R/O. H.NO: 4-24/1, SIRIKONDA, JAGITYAL, HAVE CHANGED MY NAME AS "NOMULA RAJALINGA REDDY S/O.HANMANTHU".

AJK-15824

CHANGE OF NAME

★ WE MUTHINENI JALANDHAR & ANITHA, R/O. 2-17, NAKKALAPET, DHARMAPURI, JAGTIAL. WE HAVE CHANGED OUR'S MINOR DAUGHTER'S NAME FROM MUTTINENI ANANYA TO " MUTHINENI ANANYA"

AJK-15824

CHANGE OF NAME

★ I, MUTTINENI ANITHA W/O. MUTTINENI JALENDHER R/O. 2-17, NAKKALAPET, DHARMAPURI, JAGITIAL. HAVE CHANGED MY NAME AS "MUTHINENI ANITHA" W/O. MUTHINENI JALANDHAR

AJK-15825

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్ : 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- కలెక్టర్ సత్యప్రసాద్

- గురుకులాల ఆకస్మిక తనిఖీ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 21: తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మండలంలోని పెద్దాపూర్ క్యాంపులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మిక తని ఖీ చేశారు. గురుకుల పాఠశాలను పరిసరాలు, పాడు బడ్డ బావి, డ్రైనేజీ, టాయిలెట్లు, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడబడ్డ షెడ్లు, బావి, అనవసరమైన డ్రైనేజి గుంతలు, ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, పచ్చి గడ్డిని తొలగించాలన్నారు. గదుల్లో చేపట్టిన కరెంట్, ప్లంబింగ్ పనులు త్వరగా పూర్తి చేసి కిటికీలకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పనులు, ఇబ్బందులు లేకుండా అన్నిరకాల పనులను మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వరండాలు పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని, పాఠశాల చుట్టూ ఉన్న డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోకుం డా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పలు సూచ నలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మధు సూదన్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బీసీ వెల్ఫేర్ అధికారి సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌మ హ్మద్, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహే శ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ షైపాల్‌రెడ్డి, అధికారు లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



అల్లీపూర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

రాయికల్: గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మండలంలోని అల్లీపూర్ మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆర్డీవోతో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్‌లను, మెస్ డోర్స్, చిన్నచిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్ సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో చిరంజీవి, గురుకుల పాఠశాల జిల్లా కో ఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




పెద్దాపూర్‌లో పాడుబడ్డ బావిని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

మున్సిపాలిటీల్లో డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలి

జగిత్యాల అర్బన్: జిల్లాలోని మున్సిపాలిటీల్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను, ముంపు ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ ప్రక్రియ విధిగా చేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీరు నిలువకుండా, ఇళ్లలోకి నీరు రాకుండా నీటిని దారి మళ్లించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
నేడే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.15,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,6.00,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 7.30am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శాంతి 70 - నారాయణగూడ 7.30am
తారకరామ 70 - కాచిగూడ 7.45am

GLOBAL CINEMAS RELEASE

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

MEGASTAR CHIRANJEEVI'S ICONIC FILM "SHANKARDADA" RE-RELEASING IN THEATRES
10% of Every Ticket will be Donated to the CHIRANJEEVI BLOOD BANK
నేడే బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu & B.Kishor Kumar Proudly Presents



విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 7.45am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00

KJR PICTURES THROUGH PARAMJYOTHI FILMS RELEASE 7893208524 & 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

రేపే బ్రహ్మాండమైన విడుదల



వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am

SARTHAK MOVIES

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI SAI VISUAL HOUSE 9849153511 / 7013388396

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: రైతులను రుణవిముక్తులను చేయడంతో పాటు రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని రుణవిముక్తులను చేసేందుకు వరంగల్ డిక్లరేషన్ సభలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా అధికారంలోకి వచ్చిన కేవలం 8-9 మాసాల్లోనే రైతు రుణమాఫీ చేసి చూపించిందన్నారు. ఇప్పటికే జూలై 18నుంచి ఆగస్టు 15వరకు 18వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. సాంకేతి కారణాల వల్ల కొందరు రైతులకు మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందు తున్నారని, తమ ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ అర్హత తెలుసుకొని సమ స్యను పరిష్కరించుకోవడం ద్వారా మాఫీ వర్తిస్తుందన్నారు. రెండు లక్షల పైచిలుకు రుణాల్లో కూడా ఆపై మొత్తాన్ని చెల్లించి రెండు లక్షల వరకు రుణం పొందే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో యూపీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఏక కాలంలో రూ.1లక్ష రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వానికి రైతు రుణాలను మాఫీ చేయాలనే ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు. కేవలం అంబానీ, అదానీల రుణవిముక్తికి కృషి చేస్తుంది తప్ప రైతు రుణాల మాఫీకి కాదన్నారు. రేషన్‌కార్డు లేని వారికి కూడా అధికారుల విచారణ అనంతరం మాఫీ వర్తిస్తుందని ఆందోళన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అర్హత ఉండి, సాంకేతిక కారణాలతో రుణమాఫీ వర్తించని వారి కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతిపక్షాలు రైతులకు గైడ్‌గా నిలవాలి తప్ప, రెచ్చ గొట్టడం సరికాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతల్లో చేసిన లక్ష రూపాయల రుణమాఫీ పథకం కేవలం వడ్డీ మాఫీ పథకంగా మారిందని ఎద్దేవా చేశారు. సమావేశంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, బ్లాక్ ప్రెసిడెంట్ పొలాస నందయ్య, మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, మాజీ ఎంపీపీ రమేష్‌బాబు, నాయకులు గుంటి జగదీశ్వర్, భాస్కర్‌రావు, షేక్ చాంద్ పాషా, పొగల్ల శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నాగేంద్ర, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నవ్వుల పండుగ... నేడే చూడండి
FUN FESTIVAL IN THEATERS



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

GEETHA FILM DISTRIBUTERS



గాంధేయ మార్గంలో సామాజిక కార్యకర్త పాదయాత్ర

అభివృద్ధిపై సీఎంను కలిసేందుకు హైదరాబాద్‌కు పయనం



మహాత్మాగాంధీ వేషధారణలో ధర్మ

భగత్‌నగర్, ఆగస్టు 21:తమ ప్రాంత అభివృద్ధి పై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించుకునేందు కు ఓ సామాజిక కార్యకర్త గాంధేయమార్గంలో పాదయాత్ర చేపట్టాడు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణికి చెందిన పెందోర్ ధర్మ అనే సామాజిక కార్యకర్త గాంధీ వేషధారణతో పాదయాత్రగా బయలు దేరి కరీంనగర్ బస్టాండ్‌కు చేరుకున్నాడు. ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధిపై విన్నవించేందుకు గాంధేయ మార్గంలో పాదయాత్ర చేపట్టినట్లు ధర్మ తెలిపారు.

పురుగుల మందు తాగి మహిళ మృతి



సరోజన (ఫైల్)

ఇల్లందకుంట, ఆగస్టు 21:మండలంలోని టేకుర్తికి చెందిన శ్రీరాముల సరోజన (58) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరోజన వారం రోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తుంది.ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అదే రోజు రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందింది. సరోజన భర్త రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

శంకరపట్నం, ఆగస్టు 21: మండలంలోని అంబాలపూర్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు నాటు సార తయారీ స్థావరాలపై బుధవారం దాడి చేశారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ కరీంనగర్ సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. బెల్లం పానకం ధ్వంసం చేశారు. గొల్లెన కొమురయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బైక్‌ను ఢీ కొట్టిన కారు..: ఒకరికి తీవ్ర గాయాలు

శంకరపట్నం: మండల కేంద్రం సమీపంలో కరీంనగర్- వరంగల్ రహదారిపై బుధవారం బైక్‌ను కారు ఢీకొంది. మండలంలోని ఆముదాలపల్లికి చెందిన ఆకునూరి తిరుపతిరెడ్డి బైక్‌పై వెళుతుండగా కారు ఢీకొట్టడంతో రోడ్డు పక్కకు పడిపోయాడు. తిరుపతిరెడ్డి కాలుకు తీవ్రగాయాలయ్యాయి.

రేపే బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.20.11.00.2.30.6.00.9.30
శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

టేకుచెట్ల నరికివేతపై డీఎఫ్‌వో విచారణ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 21: ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో టేకు చెట్ల నరికివేతపై విచారణకు వెళ్లిన డీఎఫ్‌వో బాలమణి ఆధ్వర్యంలోని అధికారులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. అటవీ ప్రాంతంలోని నరికిన చెట్లను అధికారులు పరిశీలించి సోదాలు నిర్వహించారు. గ్రామంలోని ఓ వ్యక్తి ఇంటిలో నిల్వ చేసిన పాత కలపను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు సిద్ధమవడంతో రైతులు

పోతిరెడ్డిపల్లిలో అధికారులను అడ్డుకున్న రైతులు

అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామ శివారులోని అటవీ సమీపాన ఉన్న 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 21 మందికి చెందిన పట్టా భూమిలోని టేకు చెట్లను గత యేడాది నరికి వేస్తే ప్రస్తుతం కలపను ఎందుకు స్వాధీన పర్చుకుంటారని అధికారులను నిలదీశారు. సుమారు మూడు గంటల పాటు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. రైతులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఓ వ్యక్తి ఇంటిలో నిల్వచేసిన పురాతన కలపను స్వాధీన పర్చుకుంటామని అటవీశాఖ అధికారులు తేల్చి చెప్పడంతో కలపను తరలిస్తే ఊరుకోబోమని అడ్డుకున్నారు. అటవీశాఖ అధికారులు ఇతర గ్రామం నుంచి వాహనాన్ని తీసుకువచ్చి కలపను సిరిసిల్ల అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. కలప విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. అనుమతి లేకుండా టేకు చెట్లను నరికితే చట్టత్యా చర్యలు తప్పవని డీఎఫ్‌వో బాలమణి హెచ్చరించారు.

ఎల్లంపల్లి నుంచి కొనసాగుతున్న ఎత్తిపోతలు

పెద్దపల్లి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి)/రామడుగు/బోయినపల్లి/ఇల్లంతకుంట: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 2,067 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా మిడ్ మానేరులోకి రెండు మోటార్ల ద్వారా 6,300 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఎన్టీపీసీకి, తాగునీటి అవసరాల కోసం 452 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 15.276 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. గాయత్రి పంప్‌హౌస్ నుంచి రాజరాజేశ్వర జలాశయానికి 17 టీఎంసీల నీటిని తరలించినట్లు అధికారులు తెలిపారు. మిడ్‌మానేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 16.59 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇల్లంతకుంట మండలంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌లో 2.66 టీఎంసీల నీరు ఉంది. మధ్యమానేరు నుంచి 3,200క్యూసెక్కుల నీటిని ఒక పంప్ ద్వారా ఎత్తిపోస్తుండగా సిద్దిపేట జిల్లా రంగనాయకసాగర్‌కు నీటి విడుదలను నిలిపివేశారు.

మద్యం మత్తులో యువకుడి హత్య

కరీంనగర్ క్రైం, ఆగస్టు 21: మద్యం మత్తులో గొడవతో కరీంనగర్ అశోక్‌నగర్‌లోని దుర్గమ్మగడ్డ ఉర్దూమీడియం స్కూల్ ఆవరణలో కొత్తగా నిర్మిస్తున్న భవనం మూడో అంతస్థులో అశోక్‌నగర్‌కు చెందిన ఎండీ ముజాయిద్‌ఖాన్ (32) మంగళవారం అర్ధరాత్రి హత్యకు గురయ్యాడు. ముజాయిద్‌ఖాన్‌ను అశోక్‌నగర్‌కు చెందిన మీర్జా సుఫియాన్‌బేగ్ హత్య చేశాడని కరీంనగర్ ఒకటో టౌన్ సీఐ సరిలాల్ తెలిపారు. సీఐ, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ముజాయిద్‌ఖాన్‌కు వివాహం జరిగినప్పటికీ భార్య అతడితో కలిసి ఉండడం లేదు. ఆటో నడుపుతూ, పూలు అమ్ముతూ జీవిస్తున్న ముజాయిద్ ఖాన్ ఒంటరిగానే అశోక్‌నగర్‌లో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి బంధువుల వద్ద భోజనం చేసిన ముజాయిద్‌ఖాన్ మద్యం సేవించి దుర్గమ్మగడ్డలోని స్కూల్ భవనంపై ఇసుకలో పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో అక్కడే సమీపంలో హోటల్‌లో పని చేస్తున్న మీర్జాసుఫియాన్‌బేగ్ అదే భవనంపైకి చేరుకుని నిద్రకు ఉపక్రమించాడు.


ముజాయిద్‌ఖాన్ (ఫైల్)

మద్యం విషయంలో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి ముజాయిద్ ఖాన్ ముఖంపై సిమెంట్ ఇటుకతో మీర్జా సుఫియాన్‌బేగ్ బాదాడు. తల, ముఖంపై తీవ్ర రక్త గాయాలతో ముజాయిద్ ఖాన్ అక్కడికక్కడే మరణించాడు. అయితే ఈ విషయాన్ని నిందితుడు స్థానికులతో రాత్రి చెప్పాడని, అయినప్పటికీ మద్యం మత్తులో అలాగే మాట్లాడుతాడని భావించారని పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం నిందితుడు తాను ఒకరిని హత్య చేశానని తన తండ్రికి చెప్పగా వెంటనే స్థానికులు భవనంపై చూడగా ముజాయిద్‌ఖాన్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సరిలాల్ వెంటనే మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచారు. అనంతరం విచారణ జరుపుతున్నారు. కాగా మృతుడు, నిందితుడు ఇద్దరు కూడా పాత నేరస్థులుగా తెలిసింది. హత్య చేసిన నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. మద్యం మత్తులో చిన్న కారణంతో గొడవకు దిగగా హత్యకు దారితీసిందని పోలీసులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సరిలాల్ తెలిపారు.

సైబర్ నేరాల కోసం పాత ఫోన్ల కొనుగోలు

● ముగ్గురు వ్యక్తుల అరెస్టు ● నాలుగు వేల మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్న సైబర్ పోలీసులు


మహ్మద్ షమీమ్, అబ్దుల్ సలాం, మహ్మద్ ఇఫ్తికార్

కోల్‌సిటీ, ఆగస్టు 21: సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పని చేయని పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం గోదావరిఖని, మేడిపల్లి ఎన్టీపీసీ ఏరియాలో బీహార్‌కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ సైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి ప్లాస్టిక్ వస్తువులు లేదా డబ్బును ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.

ఈ సమాచారం రామగుండం సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి అందగా సీసీపీఎస్ ఎస్‌హెచ్‌వో కృష్ణమూర్తి సిబ్బందితో వెళ్లి అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. బీహార్‌లోని హతియా దియారాకు చెందిన మహ్మద్ షమీమ్(30), అబ్దుల్ సలాం (28), మహ్మద్ ఇఫ్తికార్(32)ల నుంచి సుమారు 4వేల పాత మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. రామగుండం, దాని చుట్టు పక్కల ప్రాంతం నుంచి నెల రోజులలో బీహార్‌కు తరలించాలనే ఉద్దేశం తో నిందితులు ప్రజల నుంచి తక్కువ ధరకు పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారని, అట్టి మొబైల్స్‌ను తమ గ్రామంలో నివసిస్తున్న సహచరుడికి అప్పగిస్తారని విచారణలో వెల్లడైందన్నారు. అసోసియేట్ ద్వారా జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్తారా, దియోఘర్ తదితర ప్రాంతాలకు చెందిన సైబర్ నేరస్థులకు ఈ మొబైల్ ఫోన్లు సరఫరా అవుతాయని పేర్కొన్నారు. సైబర్ నేరస్థులకు విక్రయించే ముందు వారి సహచరుడు అక్తర్ ఈ మొబైల్ ఫోన్ల సాఫ్ట్‌వేర్, మదర్ బోర్డు, ఇతర భాగాలను రిపేర్ చేసి సైబర్ నేరస్థులకు ఇచ్చేవాడన్నారు. ఈ సైబర్ నేరస్థులు రిపేర్ చేసిన ఫోన్లను ఉపయోగించి మోసపూరితంగా సంపాదించిన డబ్బును అక్తర్, వారు పంచుకుంటారన్నారు. వీరిపై 318(4), 319(2), 61(2) బీఎన్ఎస్, 106 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ సెక్షన్ 66(డీ)ఐటీ యాక్ట్-2008 కింద కేసు నమోదు చేసి తెలిపారు.

ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దు...

ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వొద్దని ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి సూచించారు. పాత ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారన్నారు. ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఒక వేళ అమ్మితే అమ్మకం దారులు కూడా నేరస్థులుగా పరిగణించబడుతారన్నారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు ఉన్న సంచులు

మల్లుపల్లి శివారులో చిరుత కలకలం

అడవి పంది పిల్లలపై దాడి

గంభీరావుపేట ఆగస్టు 21: రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లుపల్లి, గోరంటాల గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సమీ పాన చిరుత అడవి పంది పిల్లలపై దాడికి తెగబడింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగినట్టు ఫారెస్టు అధికారులు ధ్రువీకరించారు. మల్లుపల్లి గోరంటాల మధ్య ఉన్న బ్రిడ్జి సమీప ప్రాంతంలో అడవిపంది పిల్లలను చిరుత చంపేసింది. ఆ ప్రాంతంలో చిరుత అడుగులతో పాటు చనిపోయిన అడవి పంది పిల్ల ఉండడంతో సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే దమ్మన్నపేట, గోరంటాల, ముచ్చర్ల అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న వ్యవసాయ పొలాల వద్ద చిరుత దాడి చేస్తూ మూగజీవాలను చంపేస్తుంది. మండలంలో ఇప్పటికే వరుస సంఘటనలు జరిగి, ఐదుకు పైగా మూగ జీవాలు మృత్యువాత పడ్డాయి. మల్లుపల్లి, గోరంటాల మధ్య చిరుత సంచరిస్తుండడంతో సమీప గ్రామస్థులు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాఖీ పౌర్ణమికి ఆర్టీసీకి రికార్డు ఆదాయం

కరీంనగర్ రీజియన్‌లో రూ.9.63 కోట్ల రాబడి

భగత్‌నగర్, ఆగస్టు 21: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కరీంనగర్ రీజియన్‌కు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరిందని ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎన్. సుచరిత తెలిపారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల్లో కరీంనగర్ రీజియన్‌కు 9 కోట్ల 63 లక్షల 46 వేల రూపాయల ఆదాయం సమకూరిందన్నారు. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా 11 డిపోల్లో రీజియన్ వ్యాప్తంగా 12,18, 192 కిలోమీటర్ల మేర బస్సులను తిప్పామన్నారు. మొత్తం 17,09,620 మంది ప్రయాణికుల్లో 12,05, 396 మంది మహాలక్ష్మి ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు. రీజియన్ వాప్తంగా ఆదాయాన్ని ఆర్జించుడంలో సహకరించిన ప్రయాణికులకు రీజినల్ మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.


ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత

జ్వరంతో వృద్ధుడి మృతి

గన్నేరువరం, ఆగస్టు 21: మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన పిట్టల రాజనర్సు (72) జ్వరంతో మృతి చెందాడు. రాజనర్సుకు వారం రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానికంగా ఉన్న డాక్టర్లచే చికిత్స చేయించుకున్నాడు. నాలుగు రోజులు గడిచినా జ్వరం తగ్గక పోవడంతో కుటుంబ సభ్యులు శనివారం రాత్రి కరీంనగర్‌కు తరలించారు. అప్పటికే జ్వర తీవ్రత పెరగగా ఇన్‌ఫెక్షన్ అన్ని అవయవాలకు సోకి మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.


రాజనర్సు (ఫైల్)

కార్యదర్శిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 21: మండలంలోని జగ్గసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈర్నపల్లి ప్రశాంత్‌కుమార్ విధులకు ఆటంకం కలిగిస్తూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... పంచాయతీ కార్యాలయంలో బుధవారం కార్యదర్శి విధులు నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన బోజ్జ చిన్నయ్య కార్యాలయానికి వచ్చాడు. తమ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు కట్టడం లేదని పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగిస్తూ చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో పోలీసు స్టేషన్‌లో కార్యదర్శి ప్రశాంత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలిక అదృశ్యం: కేసు నమోదు

కోరుట్ల రూరల్, ఆగస్టు 21: మండలంలోని మాదాపూర్‌లో బాలిక ఆదృశ్యంపై కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిప వివరాల ప్రకారం... మాదాపూర్ గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక బుధవారం ఉదయం నుంచి కనిపించకుండా పోవడంతో తన తల్లి కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలిక మంగళవారం రాత్రి సమయంలో తల్లితో కలిసి ఇంట్లోనే నిద్రించింది. వేకువ జామున నాలుగు గంటల సమయంలో తల్లి నిద్ర నుంచి లేచి చూడగా తన కుమార్తె కనపడక పోవడంతో తమ సమీప బంధువులకు సమాచారం అదించింది. దీంతో బంధువులు పలు గ్రామాల్లో బాలిక కోసం వెతికారు. బాలిక కనపడక పోవడంతో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. ఎనుగంటి మూర్తి, అల్లెపు మహేందర్‌తో పాటు మరికొందరు తన కూతురిని అపహరించినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్యాయత్నం

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 21: మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన బుధవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వేగురుపల్లికి చెందిన కనకుంట్ల కార్తీక్ తన భార్య మౌనికతో కలిసి సోమవారం రాఖీ పండగకు అత్తగారి ఊరైన చిన్నకల్వలకు వచ్చాడు. భార్యను వదిలిపెట్టి తిరిగి వేగురుపల్లి వెళ్లిపోయాడు. బుధవారం చిన్నకల్వలకు వచ్చి భార్య ఇంటికి వెళ్దామని చెప్పగా, ఆమె మరుసటి రోజు వెళ్దామని చెప్పింది. దీంతో మనస్థాపానికి గురై పెద్దపల్లి కంచర్‌బావి వద్ద పురుగు మందు తాగాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వ్యభిచార స్థావరంపై దాడి

● ఏడుగురు వ్యక్తులు అరెస్టు
● వివరాలు వెల్లడించిన ఏసీపీ ప్రకాష్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ఆర్ ప్రకాశ్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలో జన్మభూమినగర్ ఎల్ఐసీ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు దాడి చేశారు. వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఐదుగురు విటులను అరెస్టు చేశారు. ఏసీపీ ఆర్ ప్రకాశ్ తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

హమాలీవాడకు చెందిన శ్రీరామోజు కరుణాకర్ అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడని చెప్పారు. రెండు నెలలుగా వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్నారన్నారు. దీని నిర్వాహణ కోసం శాతని శంకర్ అనే వ్యక్తిని మేనేజర్‌గా నియమించుకున్నాడని తెలిపారు. శంకర్ గతంలో పట్టణంలోని ఓ లాడ్జిలో పనిచేశాడని, సోషల్ మీడియాలో అమ్మాయిల ఫొటో లను, వారి నంబర్లను తెలుసుకొని వారిని ఇక్కడికి పిలిపించి వ్యభిచారం కొనసాగిస్తున్నారని అన్నారు. విటుడి వద్ద రూ.2వేలు తీసుకొని సగం మహిళలకు ఇచ్చి సగం నిర్వాహకులు తీసుకుంటున్నారని చెప్పారు.

అందులో భాగంగానే వారం క్రితం కరీంనగర్‌కు చెందిన ఓ మహిళ ఫొటోను సోషల్ మీడియా ద్వారా సంపాదించి శంకర్ ఆమెకు ఫోన్ చేశారు. ఆమెకు షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశం కల్పిస్తామని, డబ్బులు కూడా పెద్ద మొత్తంలో ఇప్పిస్తామని మంచిర్యాలకు రావాల్సిందిగా చెప్పాడని అన్నారు.. శంకర్ మాట నమ్మి ఆ మహిళ మంగళవారం రాత్రి మంచిర్యాలకు వచ్చి ఆ ఇంటికి వెళ్లిందని ఏసీపీ తెలిపారు. శంకర్ ఆమె ఫొటోను తనకు తెలిసిన మంచిర్యాల, బెల్లంపల్లి, సీసీసీ నస్పూర్, రామకృష్ణాపూర్, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల వారికి పంపించాడన్నారు.

సమాచారం తెలుసుకున్న బెల్లంపల్లికి చెందిన కొప్పర్తి నవీన్, దేవ పోశమల్లు, రామకృష్ణాపూర్‌కు చెందిన గండి రమేశ్ హమాలీవాడకు చెందిన కొలిపాక రాజ శేఖర్, సీసీసీ నస్పూర్‌కు చెందిన గొల్లపల్లి శేఖర్‌లు రాత్రి 10 గంటల సమయంలో గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారని అన్నారు. వారు ఒక్కొక్కరు రూ.2వేల చొప్పున శంకర్‌కు ఇచ్చారని తెలిపారు. శంకర్ వారిని ఆ మహిళకు చూపించి వీరే షార్ట్‌ఫిలిం మేకర్స్ అని పరి చయం చేయించాడని ఏసీపీ చెప్పారు. వీరికి అను కూలంగా ఉంటేనే షార్ట్‌ఫిలింలో అవకాశాలు కల్పిస్తారని శంకర్ చెప్పాడని అన్నారు. అందుకుగాను డబ్బులను కూడా ఇస్తారని ఆమెకు చెప్పగా దీంతో ఆమె అందుకు ఒప్పుకుందన్నారు. సమాచారం తెలిసిన వెంటనే పట్టణ సీఐ బన్సీలాల్ సిబ్బందితో అక్కడికి వెళ్లి వారందరిని అదుపులోకి తీసుకున్నారని ఏసీపీ తెలిపారు. వీరి మొబైల్ ఫోన్లలో ప్రముఖుల నంబర్లు కూడా ఉన్నాయని ఏసీపీ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 21: కొత్తపల్లి మండల పరిధిలోని మార్క్‌ఫెడ్ గోదాం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గొల్లపల్లికి చెందిన కొట్యూరి అజయ్ (33) మృతిచెందాడని కొత్తపల్లి పోలీసులు తెలిపారు. అజయ్ కుటుంబంతో కలిసి చింతకుంటలో నివాసం ఉంటూ సెంట్రింగ్ పనిచేస్తుండేవాడని తెలిపారు. అజయ్ మంగళవారం ఉదయం కరీంనగర్‌లోని విద్యానగర్ ప్రాంతంలో సెంట్రింగ్‌పనికి వెళ్ళి తిరిగి చింతకుంటకు తన బైక్‌పై వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టగా తలకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వాగులు పొంగితే రాకపోకలు బంద్

● కల్వర్టులు, వంతెనలు లేక జనాల అవస్థలు ● ప్రతిపాదనల దశ దాటని వైనం


వాగు ప్రవాహంతో నిలిచిపోయిన రాకపోకలు

కథలాపూర్, ఆగస్టు 21: ప్రభుత్వాలు మారుతున్నా మారుమూల పల్లె వాసులకు రవాణా సదుపాయాలు మెరుగుపడక పోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో నేతలు రోడ్లు, వంతెనల నిర్మాణాలపై ఇస్తున్న హామీలు నెరవేరకపోవడం వారికి పల్లె వాసులపై ఉన్న చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతోంది. ఎన్నో సార్లు తమకు రవాణా మెరుగుపరచాలని విన్న విస్తున్నా నాయకులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల రోడ్లు అధ్వానంగా ఉండడమే కాకుండా వంతెనలు, కల్వర్టులు లేక ప్రజలు పడుతున్న కష్టాలు దారుణంగా ఉన్నాయి.

తుర్తి, తక్కళ్లపల్లి వాసుల అవస్థలెన్నో...

చందుర్తి, రుద్రంగి, కొడిమ్యాల, బీమారం మండలాల సరిహద్దుల్లో ఉన్న తుర్తి గ్రామానికి వెళ్లాలంటే అంబారి పేట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న లోలెవెల్ కల్వర్టు నుంచి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంటే రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోవాల్సి వస్తోంది. సమీప అడవుల్లోంచి నీరు పుష్కలంగా ప్రవహిస్తే రోజుల తరబడి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అదేవిధంగా తక్కళ్ళపల్లి-సిరికొండ వంతెన అర్ధాంతరంగా పనులు నిలిచిపోయిన కారణంగా వాగు పొంగితే కథలాపూర్ వైపు రాకపోకలు నిలిచిపోవాల్సిన దుర్గతి పట్టింది.

ఈ వంతెన పనులను కాంట్రాక్టర్‌తో పూర్తి చేయించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కల్వర్టులు నిర్మించి, వంతెన పూర్తి చేసి తమ అవస్థలు తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తక్కళ్లపల్లిలో నుంచి కాలినడకన వస్తున్న యువకులు


తోటి ఖైదీ బెయిల్ ఖర్చుల కోసం చోరీలు..

గోదావరిఖనిలో యువకుడి అరెస్టు



యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 21: గోదావరిఖని ప్రాంతంలో తాళం వేసి ఉన్న సింగరేణి కార్మికుల ఇళ్లలో చోరీలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ (35) గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని మిలీనియం క్వార్టర్స్, టూటౌన్ పరిధిలోని పోతనకాలనీలో దొంగతనాలు చేశాడు. డిగ్రీ పూర్తి చేసిన స్వామి నిరంజన్ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ పలుమార్లు జైలుకు వెళ్లాడు. నిందితుడిపై 14 కేసులు ఉన్నాయి.

ఒక కేసులో భద్రాచలం సబ్ జైలులో ఉన్న సమయంలో రవీందర్ అనే తోటి ఖైదీతో పరిచయం ఏర్పడింది. తన భార్య గర్భిణి అని ఎలాగైనా తనను బయటకు తీసుకు రావాలని స్వామి నిరంజన్‌ను రవీందర్ కోరాడు. రవీందర్‌ను బయటకు తీసుకు వచ్చేందుకు అవసరమైన డబ్బు సమ కూర్చుకునేందుకు దొంగతనాలు చేయాలని స్వామి నిరంజన్ నిర్ణయించుకున్నాడు. ఈనెల 9న భద్రాచలం నుంచి గోదావరిఖనికి వచ్చి మిలీనియం క్వార్టర్‌లో తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగులగొట్టి రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, రెండు తులాల వెండి చోరీ చేశాడు. క్వార్టర్‌ల పార్కింగ్‌లో బైక్‌ను తీసుకుని కొత్తగూడెంకు వెళ్లాడు. వరంగల్ శివారులో బండిలో పెట్రోల్ అయిపోవడంతో అక్కడే వదిలి బస్సులో భద్రాచలం చేరుకున్నాడు. చోరీ చేసిన నగలను కొత్తగూడెంలోని ఫైనాన్స్‌లో కుదువపెట్టి వచ్చిన డబ్బులతో లాయర్‌ను మాట్లాడి రవీందర్‌కు బెయిల్ వచ్చేలా ఏర్పాట్లు చేశాడు. చోరీ చేసిన డబ్బులు అయిపోవడం, మళ్లీ డబ్బులు అవసరం పడడంతో స్వామి నిరంజన్ మళ్లీ దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 14న పోతనకాలనీలో సింగరేణి క్వార్టర్‌లలో రెక్కీ నిర్వహించి, చాలా క్వార్టర్‌లకు తాళాలు వేసి ఉండడాన్ని గమనించాడు.

అర్ధరాత్రి 12 గంటలకు ఒక క్వార్టర్ తాళం పగులగొట్టి రూ.5500 నగదు, మరో క్వార్టర్‌లో ఎనిమిది తులాల వెండితో పాటు ఫాస్ట్ ట్రాక్‌వాచ్, బ్లూటూత్ హెడ్‌సెట్ చోరీ చేశాడు. క్వార్టర్స్ పార్కింగ్ స్థలంలో ఉన్న బైక్‌ను చోరీ చేసి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో చుంద్రుగొండ వద్ద బైక్ పాడవడంతో అక్కడే వదిలి పారిపోయాడు. తిరిగి చోరీ చేయడానికి బుధవారం పోతనకాలనీకి వచ్చిన స్వామినిరంజన్ పోలీసులకు పట్టుబడ్డాడు. టూటౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా బైక్‌పై అటువైపు వచ్చిన స్వామి నిరంజన్ పోలీసులను చూసి తప్పించుకోబోగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో చోరీ కేసును తక్కువ సమయంలో ఛేదించి, చోరీలకు పాల్పడిన స్వామినిరంజన్‌ను పట్టుకున్న ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ రమేష్, భార్గవ్, ప్రవీణ్, వెంకటేష్‌లను సీఐ అభినందించారు.

1వ తేదీన పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికలు

జగిత్యాల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష పదవికి ఎన్నికలు వచ్చే నెల 1వ తేదీన జరగనున్నట్లు ఎన్నికల అధికారి మోటూరి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు మంచాల కృష్ణలు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 25వ తేదీ, 26వ తేదీలల్లో నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. వచ్చే నెల 1వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు రాంబజార్‌లోని వైశ్య సంఘ భవనంలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రంఫలితాల ప్రకటన వెలువడుతుందని వివరించారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా వూటూరి ప్రభాకర్, రాచకొండ నరేందర్, వూటూరి హరీశ్, కొడూరి రజనీకాంత్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: రైతులు ఎలాంటి నష్టాలకు గురికాకముందే ప్రభుత్వం రుణమాఫీ విషయంలో ఎవరికీ తోచిన విధంగా వారు ప్రకటనలు చేయకుండా జీవో ద్వారా స్పష్టత ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా శాఖ బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుమారు 40శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. అన్ని రకాల ప్రూఫ్‌లు వ్యవసాయ శాఖ, రుణం ఇచ్చిన బ్యాంకుల వద్ద ఉన్నప్పటికీ మళ్లీ అధికారుల చుట్టూ రైతులను తిప్పడం ఎందుకని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందనే నమ్మకంతో గ్రామీణ ప్రజలు, రైతులు కాంగ్రెస్‌కు అండగా నిలిచారన్నారు. రుణమాఫీ కాని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రజలను ఆందోళనకు గురిచేయకుండా జీవో ద్వారా రుణమాఫీ విధివిధానాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు రావుల లింగారెడ్డి, ఇప్ప రాజేందర్‌రెడ్డి, కాసారపు భూమారెడ్డి, మెక్కొండ రాంరెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ఆగస్టు 21: మల్యాల క్రాస్ రోడ్డు వెళ్లె మార్గంలో గల వరదకాలువ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రానికి శాశ్వతంగా స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను రైతులు కోరారు. మల్యాల సింగిల్‌విండో డైరెక్టర్ సంత ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్యంపేటకు చెందిన పలు వురు రైతులు బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

బదిలీపై వెళ్తున్న సివిల్ సప్లయిస్ అధికారులకు సన్మానం

జగిత్యాల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): బదిలీపై వెళ్తున్న జిల్లా పౌరసరఫరా అధికారి వెంకటేశ్వర్ రావు, సివిల్ సప్లయి కార్పొరేషన్ డీఎం హతీరాంలను పలువురు పారాబాయిల్డ్, రా రైస్ మిలర్ల సంఘం నాయకులు వేర్వేరు సందర్భాల్లో ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల సివిల్ సప్లయి శాఖ కార్యాలయంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్‌రావును, సివిల్ సప్లయి కార్పొరేషన్ కార్యాలయంలో డీఎం హతీరాంలను వేర్వేరు సందర్భాల్లో కలిసి శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పారాబాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం నవీన్ రావు, రా రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నూనె శ్రీనివాస్, మైలారపు రాంబాబు, రా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు మల్లారెడ్డి, పెద్ది శ్రీరాములు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

జగిత్యాలరూరల్, ఆగస్టు 21: జగిత్యాల పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన కొత్తూరిస్వామి అనే వ్యక్తిని కులంపేరుతో దూషించిన సజ్జనపు రాము అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు జగిత్యాల పట్టణ ఎస్‌ఐ తిరుపతి బుధవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరి స్వామి రియల్ ఎస్టేట్‌వ్యాపారం చేస్తున్నాడు. ఓ భూమి కొనుగోలు విషయమై సజ్జనపు రాము అనే వ్యక్తి ఇంటికి వెళ్లాడు. దీంతో రాము అనే వ్యక్తి స్వామిని కులంపేరుతో దూషించి, బూతులు తిట్టినట్లు ఎస్సై తెలిపారు. స్వామి ఫిర్యాదు మేరకు రాముపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఐ నిరంజన్‌రెడ్డికి సన్మానం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు, 21: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నేరస్తులను పట్టుకోవడం, నేరస్తులను శిక్షించడం, బాధితులకు సత్వర న్యాయం చేయడంతో అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బండి ప్రశాంత్, కోరం నవీన్, డబ్బా రాజా రెడ్డి, బొమ్మెన భూమాచారి, వంగల రామస్వామి పాల్గొన్నారు.

పశ్చిమబెంగాల్ సీఎం రాజీనామా చేయాలి



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా మెడికల్ కళాశాలలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటన, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ హత్యాచార ఘటన జరిగి పదిరోజులు గడుస్తున్నా బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం అన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎంకు ఏ మాత్రం రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉన్న వెంటనే పదవికి రాజీనామా చేయాలన్నారు. హత్యాచారానికి పాల్పడిన వ్యక్తులు ఎంతటివారైనా చట్టప్రకారం బహిరంగంగా శిక్షించాలని, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కుందారపు రాజు, మాడవేణి సునీల్, విష్ణు, విఘ్నేష్, పూనీత్, విశాల్, సిద్దు, హర్ష, మనోజ్, చందు తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల, ఆగస్టు 21: దేవాలయాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తోందని ప్రభుత్వ విప్, వేమలవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. దేవాలయానికి విచేసిన ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు దేవాలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ కోరుట్లలో ఆధ్యాత్మిక కేంద్రాలకు కొదవలేదని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రం, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య-అనిల్, వైద్యుడు అనూఫ్ రావు, మున్సిపల్ మాజీ చైర్మెన్ శీలం వేణుగోపాల్, దేవాలయ మాజీ అధ్యక్షులు పుప్పాల ప్రభాకర్, జక్కుల ప్రసాద్, పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

రాయికల్, ఆగస్టు 21: అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం అన్నారు. రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని ఇసుక ట్రాక్టర్ యాజమానులు, ఎక్స్‌కవేటర్ల యజమానులతో సాండ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక వాహనం యాప్ ద్వారా అప్లికేషన్ చేసుకుని ఇసుక రవాణా చేయాలని కోరారు. ఇసుక వాహనం ద్వారా అప్లికేషన్ లేకుండా రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మన ఇసుక వాహనం ద్వారా దరఖాస్తు చేసుకుని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్ల యాజమానులకు సాయంత్రం 6 గంటల్లోపు మాత్రమే ఇసుక రవాణా చేయటానికి అనుమతులు ఉన్నాయన్నారు. ఒకవేళ సాయంత్రం ఆరు గంటల తర్వాత ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాలను పట్టుకుని వాటికి కూడా జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

మాలలపై ప్రభుత్వాలు కుట్రలు మానుకోవాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జేఏసీ డిమాండ్ - భారత్ బంద్‌కు మద్దతుగా ర్యాలీ - ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా - అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేత



ధర్మపురిలో మూసి ఉన్న దుకాణాలు



కొడిమ్యాలలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



బీర్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునసమీక్ష చేయాలని, మాలలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు మానుకోవాలని జరుగుతున్నాయని, కుట్రలు మానుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ జిల్లాలోని ఎస్సీ మాల సంఘాల జేఏసీ బాధ్యులు భారత్ బంద్‌కు మద్దతుగా వర్గీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపి, స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పట్టణంలోని దుకాణాల యజమానులను బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద భారత రాజ్యంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్ష చేయాలని, మాలలపై కుట్రలు జరుగుతున్నాయని, ఆ కుట్రలను మాలసంఘాల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకే క్రిమిలేయర్ విధానం వర్తింపజేస్తూ ఇతర కులాలకు కొనసాగింపునకు పరోక్ష మద్దతు తెలపడం విచారకరం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేస్తామని ముందుగానే ప్రకటించారని దీనివల్ల మాల సామాజికవర్గం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నా రు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేసే ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బాధ్యులు మద్దెల నారాయణ, చిత్తారి ప్రభాకర్, మ్యాదరి శ్రీహరి, కారంగుల వసంతరావు, కొప్పు వెంకటరమణ, కంటె అంజయ్య, కాయితి శంకర్, నర్ర రాజేందర్, గిద్దె శంకరయ్య, వేల్పుల ప్రవీణ్, కూనమల్ల రాజం, రమేష్, సతీష్, మెరుగు లక్ష్మణ్, కొడిపెల్లి సురేష్ తదితరులు ఉన్నారు.

ధర్మపురి: ఎస్సీ వర్గీకరణకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రైవేట్ పాఠశాలలు, సినిమా థియేటర్ మూసి వేశారు. ఉదయం నుంచి మాలమహానాడు ఆధ్వర్యంలో సభ్యులు బైక్‌ల పైన పట్టణంలో తిరుగు తూ బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో మాల మహానాడు నాయకులు, సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో ధర్మపురి మాజీ ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, కౌన్సిలర్స్ తరాల్ల కార్తీక్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ కాళ్ల సత్తయ్య, అనంతుల లక్ష్మణ్, జంజిరికాని శ్రీనివాస్, దాసరి విజయ్, రాజన్న పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వ్యాపార సంస్థలను మూసివేయించారు. జవ్వాజి శంకర్, చెలుమల రాయలింగం వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని మూటపెల్లిలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, మాల సంఘం అధ్యక్షుడు అలుపట్ల లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి: ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి రాస్తారోకో చేశారు. దుకాణాలు బంద్ చేయించి, అంబేద్కర్ కూడలిలలో నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొనగంటి రాజయ్య, కామాద్రి అరుణ్, మేరుగు శ్రీనివాస్, శంకరయ్య, శ్రీనివాస్, రాజమౌళి, భూమయ్య, వినోద్, కిరణ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి సభ్యులు మండల కేంద్రంలోని ఇందిరానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి మండలంలోని అన్ని గ్రామాలు తిరిగారు. అన్ని వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సదాల అశోక్, మేసు యేసుదాసు, ఉయ్యాల కిషన్, బేర అశోక్, కనుక రవి, సదాల ఎలీషా, ఏలీయా, మరేష్, అనీల్, రాజ్ కుమార్, రాజేంధర్, వినోద్, సతీస్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలలను, కళాశాలను, వ్యాపార సంస్థలు, దుకాణాలను, మాల మహానాడు నాయకులు బందు చేయించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు కాయిత రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణపై పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు గుమ్మడి సత్యం, నాయకులు లక్ష్మీరాజం, నర్సింగరావు, మురళి, చంద్రమొహన్, అనిల్, రాకేష్ మహేందర్, శ్యాం, శ్రీనివాస్, రాము, చంద్రశేఖర్, రాజేందర్, బాపు, మహేందర్, సురేష్, చందు, సంజీవ్, తదితరులు ఉన్నారు.

రుణమాఫీపై రైతుల సందేహాలను నివృత్తి చేయాలి

- కలెక్టర్ సత్యప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రుణమాఫీపై రైతులకు ఉన్న సందేహాల ను మండల వ్యవసాయ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నివృత్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ ఏవోలతో సమీక్ష సమావేశంను నిర్వహించి పలు సూచనలు సలహాలను అందించారు. మండలాల్లో రుణమాఫీ పొందిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయశాఖ అధికారులు వారివారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులను తీసుకొని వాటిని క్రాప్ లోన్ వీవర్స్ పోర్టల్‌లో ఉన్న సమాచారంతో సరిపోల్చాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

● గురుకులాల్లో వసతుల కల్పనపై దృష్టి సారించాలి..

జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పట్టణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలు, హస్టల్‌లో మౌలిక వసతుల కల్పనపై ఆధికారులు, ప్రిన్సిపల్స్ దృష్టి సారించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని రెసిడెన్షి యల్, హాస్టల్స్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను ఇంజనీర్లులతో వేయించి ప్రతీ హాస్టల్, గురకులాల్లో మెస్ డోర్సు ఎలక్ట్రికల్ రిపేరింగ్ లాంటి పనలకు మరమ్మతులు నిర్వహించి నిధులు మంజూరు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గురుకుల, హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కోరుట్ల, ఆగస్టు 21: సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి శివానందం, సభ్యులు గంటేడి రాజ్‌మోహన్, నల్ల లక్ష్మీనారాయణ, ఎండీ సైఫోద్దిన్, రాజయ్య, లక్ష్మీకాంతం, గంగారాం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి డెంగ్యూ

ధర్మపురి, ఆగస్టు 21: మండలంలోని నేరెళ్ల పీహెచ్‌సీ పరిధిలోగల కమలాపూర్, గోపులాపూర్ గ్రామాల్లో ఇద్దరికి డెంగ్యూ సోకింది. ప్రస్తుతం వారిద్దరు ఇంటివద్ద కోలుకుంటున్నారు. ఆయా గ్రామాలను డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సందర్శించారు. పరిసరాలను శుభ్రం చేయించారు. తగు జాగ్రత్తలను పాటించాలని సూచించారు.

బీర్ బాటిల్‌లో చెత్త



బీర్ బాటిల్‌లో ఉన్న చెత్త

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: బీర్ బాటిల్‌లో వచ్చిన చెత్తను చూసి ఓ యువకుడు ఖంగుతిన్న ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని బైపాస్ రోడ్‌లో గల ఆర్‌ఆర్‌ఆర్ వైన్స్‌లో ఓ యువకుడు బీరు బాటిల్‌ను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూడగా బీర్ బాటిల్‌లో చెత్త, పాకురు ఉండడం గమనించిన యువకుడు షాక్‌కు గురయ్యాడు. వెంటనే బాటిల్‌ను తీసుకువచ్చి, వైన్స్‌షాప్‌లో రిటర్న్ ఇవ్వగా షాప్ యజమాని మరో బీరు ఇచ్చి పంపారు. ఇదే విషయమై షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ బీర్ బాటిల్‌లో చెత్తవస్తే తమకు సంబంధం లేదని, ఆ బాటిల్ తిరిగి కంపెనీకి రిటర్న్ చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన బీర్‌బాటిల్ తిఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

హోం వర్క్ చేయలేదని విద్యార్థినికి దండన

జగిత్యాల అర్బన్, ఆగస్టు 21: హోం వర్క్ చేయలేదని రెండో తరగతి చదువుతున్న విద్యార్థినిని దండించిన ఉపాధ్యాయుడి తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న అక్షిత అనే విద్యార్థిని గణితం హోం వర్క్ చేయకపోవడంతో ఉపాధ్యాయుడు కుమారస్వామి, విద్యార్థిని చెంపపై కొట్టగా దెబ్బ బలంగా తగిలి చెవిలో నుంచి రక్తస్రావం అయినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పాపను స్థానిక ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదే విషయమై ఎంఈవో గాయత్రిని వివరణ కోరగా చిన్న దెబ్బతగలడం వల్ల కాస్త రక్తం వచ్చిందని తెలిపారు.

మీ సేవా కేంద్రాల తనిఖీ

రాయికల్, ఆగస్టు 21: మండలంలోని మీ సేవా కేంద్రాలను జిల్లా మేనేజర్ మమత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరు క్యాష్‌లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని మీ సేవా సెంటర్లు ఈఎస్టీ గైడెన్స్ ప్రకారం నడుచుకోవాలని, దరఖాస్తుదారుల దగ్గర ఎలాంటి అధిక రుసుములు తీసుకోకుండా సర్వీసులు చేయాలని సూచించారు. వీరి వెంట టీజీటీఎస్ మీ సేవ జిల్లా మేనేజర్ చేతన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వర్షకొండ జడ్పీ పాఠశాలలో సీఐ ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న వయసులో గంజాయి తీసుకోవడం వల్ల వచ్చే అనార్థాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రోడ్డెక్కిన రైతన్నలు

- రోడ్డుపై పడుకొని నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



రైతులతో కలిసి రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంర్

కొడిమ్యాల, ఆగస్టు 21: రైతులందరికీ రుణమాఫీ చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. బుధవారం జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న మండలంలోని పూడూర్ రోడ్డుపై రుణ మాఫీ అందరికి చేయాలని కోరుతూ రైతులు రాస్తారోకో ధర్నా చేశారు. ఈ దర్నా రాస్తారోకోలో రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి మోసం చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 40 శాతం రుణమాఫీ కాలేదన్నారు. పూడూర్‌లో 620 మంది రైతులు ఉంటే 120 మందికి మాత్రమే రుణ మాఫీ అయిందన్నారు. రుణ మాఫీ కాని రైతులకు కటాఫ్ తేదీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులను, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌ను పోలీసులు అడ్డుకొని అక్కడ నుంచి పంపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, మల్యాల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, తిర్మాలాపూర్ సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్, మాజీ సర్పంచులు మల్లేశం ముదిరాజు, అయిలయ్య, తిరుపతి, మల్లేశంయాదవ్, మహిపాల్, రమేష్, లింగాగౌడ్, స్వామి, చంద్రమొహన్, శరత్, నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకులు, వివిద గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో కొడిమ్యాల, మల్యాల ఎస్సై సందీప్, నరేష్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దాదాపు అరగంట సేపు ఎటువైపు వాహనాలు అటువైపు నిలిచిపోయాయి.

ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

కొడిమ్యాల, ఆగస్టు 21 : ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) సభ్యత్వ నమోదును రెండోరోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ఉపాధ్యాయులను వెంటనే తమ జిల్లాలకు పంపాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి పే స్కేల్ అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలకు వెంటనే జీవో విడుదల చేయాలన్నారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తపస్ మండల సంఘం ప్రధాన కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి గోనెపల్లి శ్రీనివాస్, మండల బాద్యులు గుడి భూపతిరెడ్డి, బొమ్మ నరేష్, రాజన్న ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత - మున్సిపల్ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సుజాత

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21: సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో కౌన్సిలర్ మర్రి పోచయ్య మరణించిగా సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభ్యుల తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. 18వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, 23వ వార్డు కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డిలు పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని వాటి బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని కోరారు. సమావేశంలో ప్రవేశపెట్టిన అంశాలను సభ్యులందరు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్‌పర్సన్ రాణవేని సుజాత మాట్లాడుతూ సభ్యులు సభదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరగా పరిష్కారిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమిషనర్ మోహన్, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

జగిత్యాల అర్బన్: పట్టణంలోని 39వ వార్డు వాణీనగర్‌కు చెందిన శ్రీనివాస్, 13వ వార్డుకు చెందిన ఆసిఫ్ అనే లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఎల్‌వోసీని బుధవారం అందజేశారు.

బీర్‌పూర్: మండలంలోని కొల్వాయి గ్రామానికి చెందిన హన్మంతరావ్ అనారోగ్యంతో హైదారాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

ధర్మపురి: రైతులం దరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మపురి మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఈ నెల 22న గురువారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఇబ్రహీంపట్నం: పట్టణంలోని పానీపూరి బండ్ల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే కఠినంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు పానీపూరి బండ్లపై దాడులు నిర్వహించి ఐదువేల రూపాయలు జరిమానా విధించారు.

కోరుట్ల రూరల్: రైతుల రుణమాఫీలో ఉన్న సాంకేతిక లోపాలను తొలగించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కొరుతూ ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్‌కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వినతిపత్రం అందించారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. బుధవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 463 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

- రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కోరుట్ల పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి పిలుపునిచ్చారు.